# బావివద్ద ఒక మహిళ యేసును కలుసుకొన్నది

## సాక్ష్యమివ్వడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని పిల్లలకు బోధించండి.

పిల్లల అవసరాలు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను క్రింది వాటి నుండి ఎన్నుకొండి.

### సమరయ స్త్రీ

ఎవరైనా పెద్దవారు లేదా ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి సమరయ స్త్రీ కథను చెప్పాలి లేదా యోహాను 4:4-42 నుండి చదవాలి, దేవుని ప్రేమ క్షమాపణ మరియు ఆయనిచ్చే నిత్యజీవాలను గూర్చి తనకు కలిసిన వారందరికి చెప్పడానికి యేసు ఏ విధంగా ఎప్పుడూ సిద్ధంగా ఉండేవాడో ఈ కథ మనకు తెలియజేస్తుంది.



**వీలైతే ఈ పటాన్ని చూస్తూ పిల్లలు పటాలు గీయవచ్చు లేదా ఈ చిత్రానికి రంగులు వేయవచ్చు.**

**ప్రశ్నలు :** కథ చెప్పిన తర్వాత క్రింది ప్రశ్నలడగండి. *ప్రతి ప్రశ్న తర్వాత జవాబు సూచించబడింది.*

- యేసు బావి వద్ద ఏం చేస్తున్నాడు? *(6వ వచనం చూడండి)*
- యేసు కొన్ని నీళ్ళివ్వమని అడిగినప్పుడు ఆ స్త్రీ ఎందుకు ఆశ్చర్య పడింది? *(9వ వచనం చూడండి)*
- ఆ స్త్రీకి ఎటువంటి నీళ్ళిస్తానని యేసు చెప్పాడు? *(14వ వచనం చూడండి)*
- ప్రజలందరూ దేవున్ని ఆరాధించవల్సిన ప్రత్యేకమైన స్థలం ఏదైనా ఉందా? *(21 మరియు 24వ వచనాలను చూడండి)*
- తానెవరినని యేసు చెప్పాడు. *(26వ వచనం చూడండి)*
- పొలాలకుకోత సమయం వచ్చిందని చెప్పండలో యేసు ఉద్దేశమేమి? *(జవాబు : ఎంతో మంది యేసును గూర్చిన సువార్త వినడానికి సిద్ధంగా ఉన్నారు కాని ముందు మనం వారికి చెప్పాలి అని ఆయన కోరుతున్నాడు.)*

ఈ కథలోని ముఖ్యమైన భాగాలను నాటికగా ప్రదర్శించండి ఆరాధన యొక్క ముఖ్య నాయకునితో కలిసి నాటిక ప్రదర్శనకు ఏర్పాట్లు చేయండి. పిల్లలను నాటిక కొరకు సిద్ధపర్చడానికి మీ సమయాన్ని వినియోగించండి. అన్ని విషయాలు ప్రదిర్శంచనవసరంలేదు.

- **పెద్ద పిల్లలు లేదా పెద్దవారు** క్రింది పాత్రలు ధరించాలి.

  **కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పి, పిల్లలు చెప్పవల్సిన సంభాషణలు జ్ఞాపకం చేయాలి.

  **యేసు :** బావి వంటి దాని ప్రక్కన కూర్చోవాలి.

  **సమరయ స్త్రీ :** తలమీద ఒక "జగ్" పెట్టుకోవాలి (కుండ లేదా బిందె)

**చిన్నపిల్లలు** ధరించవల్సిన పాత్రలు :

చేతిలో ఆహారంతో **శిష్యులు**

**సమరయులు**

**యేసు :** బావి ప్రక్కన కూర్చోవాలి.

**కథకుడు :** యోహాను 4:1-26 నుండి కథలో మొదటి భాగం చెప్పాలి. తర్వాత "శిష్యులేమంటున్నారో" వినండి అనాలి.

**శిష్యులు :** బోధకుడా! నీవు చాలా అలసిపోయావు. మనం చాలా దూరం ప్రయాణించాం. ఈ బావి దగ్గర కాసేపు అలసట తీర్చుకో ఈ సమరయ గ్రామంలోకి వెళ్ళి మేం తినడానికి ఏమైనా తీసుకొని వస్తాం.

**సమరయ స్త్రీ :** కుండ పట్టుకొని యేసు వైపు రావాలి.

**యేసు :** అమ్మా, దయచేసి త్రాగడానికి కొన్ని నీళ్ళివ్వు.

**సమరయ స్త్రీ :** ఆశ్చర్యంగా చూస్తూ, నీవు యూదునిలా ఉన్నావు, మరి సమరయురాలినైన నన్ను నీళ్ళిమ్మని అడుగు తున్నావెందుకు?

**యేసు :** నీవు మరెన్నడూ దాహంగొనకుండా ఉండేలా నీకు జీవజలాన్ని నేనివ్వగలను.

**సమరయ స్త్రీ :** ఆశ్చర్యంగా..అదెలా?

**యేసు :** దేవుడేర్పరచుకొన్న మెస్సయ్యాను నేనే.

**కథకుడు :** యోహాను 4:27-38 నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి. "శిష్యులేమంటున్నారో విందామా?" అనాలి.

**శిష్యులు :** అటు చూడండి! యేసుతో మాట్లాడుతున్న ఆ స్త్రీ ఎవరు? ఆమె తన కుండనిక్కడే వదిలిపెట్టి ఊరిలోకి వెళ్ళింది ఎంతో ఉత్సాహంతో కనిపిస్తుంది. బోధకుడా, ఆహారం తినండి.

**యేసు :** నాకు వేరే ఆహారం ఉంది. ప్రజలు దేవున్ని ఎరిగేలా చేయడమే నాకు నిజమైన ఆహారం. ఎవరికైనా ఎప్పుడైనా సువార్త చెప్పడానికి సిద్ధంగా ఉండండి.

**కథకుడు :** యోహాను 4:39-42 నుండి కథలోని మూడవ భాగం చెప్పాలి. తర్వాత "సమరయ స్త్రీ ఏమంటుందో వినండి" అనాలి.

**సమరయ స్త్రీ :** సమరయులతో "రండి నేను చేసినవన్నీ నాతో చెప్పిన వ్యక్తిని, చూడండి." తర్వాత "అతడు దేవుడేర్పరచుకొన్న వాడై ఉంటాడా?"

**సమరయులు :** పదండి మనం వెళ్ళి ఆయనను చూద్దాం. మనం కూడా ఆయన యందు విశ్వాసముంచుదాం.

**కథకుడు :** నాటిక ప్రదర్శించడంలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలపాలి.

ఒకవేళ, పిల్లలు పెద్దల కొరకు ఈ నాటికను ప్రదర్శించినట్టయితే మొదటి బాగంలో ఇవ్వబడన ప్రశ్నలు కూడ వారు పెద్దవారినడగవచ్చు. "మనమూహించని విధంగా యేసు మాటలకు స్పందించినవారు మరెవరైనా ఉన్నారా? ఉంటే ఉదాహరణలివ్వండి" అని అడగాలి. (సభికులు జవాబు చెప్పేలా చూడాలి).



**ఒకబావి యొక్క పటాన్ని గీయండి.** పిల్లలు దాన్ని చూస్తూ తాము కూడా గీయాలి. ఆ తర్వాత వచ్చే ఆరాధన సమయంలో వారు ఆ పటాలను పెద్దలకు చూపించాలి. దేవుడిచ్చే జీవజలాన్ని పొందడానికి ఇష్టపడేవారికి దానినందివ్వడానికి మనం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆ పటం వివరిస్తుందని చెప్పండి.

**కొలస్సి 4:3ను కంఠస్థం చేయండి.**

కవితలు చెప్పండి. నలుగురు పిల్లలు **కీర్తనలు 19:1–4** వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

**ప్రార్థన :** ప్రభువా! మేమెక్కడుంటే అక్కడ నిన్ను ఆరాధించగలుగుతున్నందుకు నీకు వందనాలు, అన్ని భాషలు మాట్లాడే వారిని అన్ని సంస్కృతుల వారిని నీవు ప్రేమిస్తున్నావు. అన్ని దేశాల వారికి నీ సువార్తను తీసుకొని వెళ్ళేందుకు నీవు మమ్మల్ని పంపినందుకు వందనాలు. మా చుట్టూ ఉన్న ప్రజలందరు నీ సువార్తకు స్పందించడానికి సిద్ధంగా ఉన్నారని మేం గుర్తుంచుకోవడానికి సహాయం చేయండి వారికి చెప్పే విషయంలో మేం నమ్మకంగా ఉండడానికి సహాయం చేయండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net